**మంచిమాట**

మీ వెనక మీ గురించి చెడుగా మాట్లాడేవారిని గురించి ఆలోచించవద్దు. ఎందుకంటే వారి స్థానమెప్పుడూ మీ వెనకే ఉంటుంది.

DD9 వార్త

తెలుగు దినపత్రిక

www.dd9vaartha.com

సంపుటి : 01 సంచిక : 184 శుక్రవారం, 20, ఫిబ్రవరి 2026, పేజీలు - 06 వెల : 3/-


## ఇచ్చిన హామీల మేరకు ఈసారైనా బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలి

### : సీఎంకు కేటీఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆ ర్ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి బహిరం గలేఖ రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు సగం కాలం పూర్తవుతున్నా ,ఇప్పటికీ హామీల్లో 95 శాతం పెండింగ్‌లోనే ఉన్నాయని ఆరోపించారు. ఈ సారైన బడ్జెట్ కటాయింపులు చేయాలని లేనిపక్షంలో తెలం గాణ సమాజం ఇంకా ఓపికపట్టే ప్రసక్తే లేదని గుర్తుచేశారు.ఆరు గ్యారెంటీల పేర్లు చెప్పి అధికారంలోకి వచ్చి వాటి అమలను పక్కన పెట్టారని, ఇప్పటి వరకు ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలో హామీ ఇచ్చిన మహిళలు, వృద్ధులు, విద్యార్థి, యువత, రైతన్నల కోసం భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. డిక్లరే షన్ల పేరుతో హామీలు ఇచ్చిన మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలి.

# కర్రెగుట్టల్లో తుపాకుల మోత...

**ములుగు జిల్లా అటవీ ప్రాంతంలో ఉద్రిక్తత**
**పోలీస్ మావోల మధ్య భీకర పోరు**
**ఎదురు కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి**
**త్రుటిలో తప్పించుకున్న దేవ్ జీ?**
**దేవుజి లక్ష్యంగా ఆపరేషన్ కాగార్-2**
**ఉలిక్కి పడ్డ వాజేడు -- వెంకటాపురం మండలాలు**
**కర్రెగుట్టలను చుట్టుముట్టిన గ్రేహౌండ్స్ బలగాలు**

ఏటూరు నాగారం క్రైమ్, ఫిబ్రవరి 18,(డీడీ9 వార్త): ములుగు జిల్లా సరిహద్దు అటవీ ప్రాంతంలో ఉన్న కర్రెగుట్టల్లో జరిగినట్లు సమాచారం వెలువడిన కాల్పుల ఘటన స్థానికంగా ఉద్రిక్తతను రేకెత్తించింది. భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో మావోయిస్టు దళాలతో ఎదురుకాల్పులు జరిగినట్లు అధికార వర్గాలు సూచిస్తున్నాయి. ఈ ఘటనలో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం ఉన్నప్పటికీ, దీనిపై అధికారిక ధృవీకరణ కోసం



ఎదురుచూస్తున్నారు.అధికారుల సమాచారం ప్రకారం, సరిహద్దు ప్రాంతమైన ఛత్తీస్‌గఢ్ అటవీ మండలాలకు సమీపంగా ఉన్న ఈ ప్రాంతంలో ఇటీవల భద్రతా బలగాలు విస్తృతంగా కూంబింగ్ చర్యలు చేపట్టాయి. ముఖ్యంగా బీజాపూర్ జిల్లా, కాంకేర్ జిల్లా, సుక్మా జిల్లా ప్రాంతాల మధ్య ఉన్న అడవి మార్గాల్లో మావోయిస్టుల సంచారం పెరిగినట్లు ఇంటెలిజెన్స్ నివేదికలు సూచించినట్లు తెలుస్తోంది.



**దేవుజి లక్ష్యంగా ఆపరేషన్?**

భద్రతా సంస్థల వర్గాల ప్రకారం, కేంద్ర కమిటీకి చెందిన ప్రముఖ నేత "దేవుజి" అలియాస్ తిప్పిరి తిరుపతి ఆ ప్రాంతంలో ఉన్నారనే అనుమానంతో ప్రత్యేక బలగాలు గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు సమాచారం. ఈ క్రమంలో అడవి ప్రాంతంలో మావోయిస్టు యాక్షన్ టీమ్‌తో తారసపడడంతో కాల్పులు చోటుచేసుకున్నాయని చెబుతున్నారు.

**సరిహద్దు గ్రామాల్లో ఆందోళన**






ఈ కాల్పుల వార్తలతో వాజేడు మండలం, వెంకటాపురం మండలం పరిసర గ్రామాల్లో అప్రమత్త పరిస్థితి నెలకొంది. రాత్రి వేళల్లో భద్రతా బలగాల కదలికలు పెరగడంతో గ్రామస్తుల్లో ఆందోళన కనిపించినట్లు స్థానిక సమాచారం.
అటవీ ప్రాంతానికి సమీపంలోని ఏటూరునాగారం పరిధిలో కూడా భద్రతా చర్యలు కట్టుదిట్టం చేసినట్లు తెలుస్తోంది.

**షెల్టర్ జోన్‌గా కర్రెగుట్టలు?**

కర్రెగుట్టల ప్రాంతం గతంలో మావోయిస్టుల తాత్కాలిక ఆశ్రయ ప్రాంతంగా ఉపయోగించబడిందని భద్రతా వర్గాలు భావిస్తున్నాయి. కొంతకాలంగా కార్యకలాపాలు తగ్గినట్లు కనిపించినప్పటికీ, ఇటీవల మళ్లీ కదలికలు పెరిగినట్లు సమాచారం రావడంతో భారీ స్థాయిలో కూంబింగ్ చేపట్టినట్లు తెలుస్తోంది.

**మృతుల వివరాలపై స్పష్టత లేదు**

ఎదురుకాల్పుల్లో మృతి చెందిన వారెవరు? వారిలో అగ్రనేతలు ఉన్నారా? అనే అంశాలపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు. భద్రతా బలగాలు ఆ ప్రాంతంలో కొనసాగుతున్న గాలింపు చర్యల అనంతరం పూర్తి వివరాలు వెల్లడించే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నట్లు సమాచారం.
ఈ ఘటనతో ములుగు అటవీ ప్రాంతంలో మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

### తెలంగాణ నేతలు బాగా పనిచేస్తున్నారు..

## రాహుల్, ఖర్గే కితాబు..



ఢిల్లీ, ఫిబ్రవరి 19 : కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వ పనితీరుపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాల అమలుతీరును అడిగి ఏఐసీసీ నేతలు తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయం తెలుసుకోవాలని రాహు ల్‌గాంధీ సూచించారు. వరి ధాన్యం సాగు, కొనుగోలుకు సంబంధించిన విషయాలపై రాహుల్, ఖర్గే ప్రత్యేకంగా ఆరా తీశారు. తెలంగాణలో ఆయిల్ ఫాం పంటను ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతు సంక్షేమం విషయంలో కాంప్రమైజ్ కావొద్దని ఏఐసీసీ నేతలు సూచించారు. పార్టీని బలోపేతం చేయాలని రాహుల్ దిశానిర్దేశం చేశారు.తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు చాలా బాగున్నాయని ఏఐసీసీ నేతలు ప్రశంసించారు. గ్రేటర్ ఎన్నికలు ముందు జరపాలా..? లేదా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ముందు జరపాలా? అనే అంశం క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోవాలనే అభిప్రాయానికి నేతలు వచ్చారు. శాఖల వారీగా మంత్రుల నిర్ణయాలని రాహుల్ గాంధీ అడిగి తెలుసుకున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉంటుంది కాబట్టి గెలవొచ్చని, కానీ లోకల్ బాడీ ఎన్నికల్లో గెలవాలంటే క్షేత్రస్థాయిలో బలంగా ఉండాలని ఖర్గే మార్గనిర్దేశం చేశారు. నేతలు సమష్టిగా పనిచేస్తే అద్భుతమైన ఫలితాలు ఉంటాయని మంత్రులంతా నిరూపించారని రాహుల్‌గాంధీ కితాబిచ్చారు.

## నకిలీ వెబ్‌సైట్ల మాయాజాలం..

### సీపీ సజ్జనార్ కీలక సూచనలు..



హైదరాబాద్ : ప్రస్తుతం డిజిటల్ యుగం నడుస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ టెక్నాలజీ, క్లౌడ్ కంప్యూటింగ్, తదితర రంగాలు దూసుకెళ్తున్నాయి. అయితే సాంకేతికత పెరిగిన నేపథ్యంలో ఏ చిన్న సమాచారం కావాలన్నా వెంటనే గూగుల్ లేదా ఇతర సెర్చ్ ఇంజిన్ లను ఆశ్ర యిం చడం సాధారణంగా మారింది. అయితే ఈ అలవాటే ఇప్పుడు సైబర్ నేరగాళ్లకు ఆయుధంగా మారింది. సెర్చ్ ఇంజిన్ వెబ్ సైట్లలో అగ్రస్థానంలో కనిపించినంత మాత్రాన అది అసలైన, సురక్షితమైన వెబ్‌సైట్ అని గుడ్డిగా నమ్మితే మోసపోయే ప్రమాదం ఉందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరికలు జారీ చేశారు. ఆన్ లైన్ మోసాల పట్ల ప్రజలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన సూచించారు.సెర్చ్ ఇంజిన్ ర్యాంకింగ్‌లతో మోసాలు.. తస్మాత్ జాగ్రత్తఏ చిన్న సమాచారం కావాలన్నా వెంటనే గూగుల్ లేదా ఇతర సెర్చ్ ఇంజిన్లలో వెతకడం మనకు అలవాటు. అయితే, ఈ అలవాటే సైబర్ నేరగాళ్లకు వరంగా మారుతోంది. సెర్చ్ ఇంజిన్లలో టాప్‌లో కనిపించే వెబ్‌సైట్లు లేదా 'స్పాన్సర్డ్' అని ఉన్న లింకులు అన్నీ సురక్షితమైనవి కావని గుర్తించాలి. కేవలం సెర్చ్ ఫలితాల్లో పైన కనిపించినంత మాత్రాన అది అసలైన వెబ్‌సైట్ అని గుడ్డిగా నమ్మితే నిలువునా మునిగిపోయే ప్రమాదం ఉంది.నకిలీ వెబ్‌సైట్ల మాయాజాలం..సైబర్ ముఠాలు ఇప్పుడు అధునాతన 'సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్' (ఎస్ఈఓ) పద్ధతులను, పెయిడ్ యాడ్స్‌ను ఆసరాగా చేసుకుంటున్నాయి.

## స్టాలిన్ కు సుప్రీంకోర్టు షాక్

### తమిళనాడులో ఏంటీ సంస్కృతి



తమిళనాడు:ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు సిద్ద మమ వుతున్న తమిళనాడుస్టాలిన్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఇవాళ గట్టి షాక్ ఇచ్చి ంది. ఉచిత పథకాల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై మండి పడింది. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా పెరిగిపోతున్న ఉచిత పథకాల సంస్కృతిపై మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇంతకీ సుప్రీంకోర్టు ఆగ్ర హానికి కారణమైన తమిళనాడు ఉచిత పథకాల అంశం ఏంటో ఓసారి చూద్దాం.. తమిళనాడులో డీఎంకే ప్రభుత్వానికి తాజాగా పేదలకు ఉచిత విద్యుత్ ఇచ్చే విషయంలో 2024 నాటి విద్యుత్ చట్టంలోని నిబంధనలు అడ్డంకిగా మారాయి. దీంతో 2024 నాటి విద్యుత్ సవరణ నిబంధనలలోని నిబంధన 23ని సవాలు చేస్తూ తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థ సుప్రీంకోర్టు వరకూ వెళ్లింది. ఈ నిబంధన నుంచి తమ ఉచిత పథకానికి మినహాయింపు ఇవ్వాలని కోరింది. దీనిపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది.ఎన్నికలకు ముందు తమిళనాడులో ఉచిత పథకాల పంపిణీపై సుప్రీంకోర్టు ఈ సందర్భంగా తీవ్ర వ్యాఖ్యలు చేసింది. అదే సమయంలో ఇతర రాష్ట్రాలకు కూడా బలమైన సందేశాన్ని పంపింది. మీరు ఉచిత ఆహారం, ఉచిత విద్యుత్, ఉచిత సైకిల్ ఇవ్వడం ద్వారా తమిళనాడు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

### అక్రమ కేసులు పెడుతున్న పోలీసు అధికారులను వదిలి పెట్టబోం

ఆదిలాబాద్ : ప్రజలిచ్చిన తీర్పును గౌరవించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతుందని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ అడుగులకు మడుగులు ఒత్తుతున్న పోలీసుల అధికారులపై చట్టప రంగా చర్యలు తీసుకుంటామని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభు త్వమేనని, వదిలి పెట్టబోమని హెచ్చరించారు.ఆదిలాబాద్ జైలులో ఉన్న మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ గురువారం పరామర్శించారు. అనంతరం జైలు బయట హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. క్యాతనపల్లి మున్సిపల్‌లో 22 స్థానాలకు గాను 14 స్థానాలను బీఆర్ఎస్ గెలిస్తే, ప్రజలు ఇచ్చిన తీర్పును అంగీకరించకుండా, చైర్మన్ ఎన్నిక రోజు కావాలనే పోలీసు బందోబస్తు లేకుండా చేసి, చైర్మన్ ఎన్నిక జరగకుండా వాయిదా పడేలా చేశారని ఆరోపించారు.అధికారులు,



పోలీసుల సమక్షంలో, మంత్రి వివేక్ చూస్తుండగానే దళిత, గిరిజన, మహిళా కౌన్సి లర్లపై దౌర్జన్యంగా, అసభ్యంగా ప్రవర్తించారని విమర్శించారు. బాల్క సుమన్, కోవ లక్ష్మిలను లోపలికి పంపించకుండా కేవలం కాంగ్రెస్ మంత్రిని ఎలా పంపిస్తారని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులపై దాడి చేశారని పేర్కొన్నారు. బీఆ ర్ఎస్ నాయకులే దాడులు చేశారంటూ పోలీ సులు అక్రమ కేసులు నమోదు చేసి బాల్క సుమ న్‌ను అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాతన్‌పల్లి, జనగామ, ఇబ్రహీంపట్నం, ఆమ నగల్ లో బీఆర్ఎస్ నాయకులను, కౌన్సిలర్లను పోలీసు బలగాలతో భయభ్రాంతులకు గురిచే శారని ఆరోపించారు. జనగామలో ఓటింగ్ కోసం బీఆర్ఎస్ కౌన్సిలర్ చేతి పైకెత్తితే, వెనుక నుంచి కాంగ్రెస్ కౌన్సిలర్లు చేతులు పట్టి లాగి బెదిరించే పేర్కొన్నారు.

# సిద్ధిపేట నుంచే హరీష్ పై పోటీ, ఇక ఉండదు

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం. జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ ఖాయ మైంది. మే లో కొత్త పార్టీ ప్రకటనకు రంగం సిద్ధం అవుతోంది. ఇప్పటికే ఎన్నికల సంఘం వద్ద ఈ మేరకు కస రత్తు జరుగుతోంది. అదే విధంగా వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేసే అసె ంబ్లీ స్థానం పైన కవిత తాజా గా స్పష్టత ఇచ్చారు. భవిష్యత్ లో బీజేపీ.. బీఆర్ఎస్ ఉండవంటూ కవిత సంచలన వ్యాఖ్యలు చేసారు. అయితే.. కవిత బీఆర్ఎస్ లక్ష్యంగా తన పార్టీ అభ్యర్థులను బరిలోకి దించేలా ప్లాన్స్ సిద్ధం చేస్తున్నట్లు కనిపి స్తోంది. త్వరలోనే రాజకీయంగా తన కార్యాచరణ ప్రకటించేందుకు కవిత సమాయత్తం అవు తున్నారు.జాగృతి అధ్యక్షురాలు.. కేసీఆర్ కుమార్తె కవిత కీలక వ్యాఖ్యలు చేసారు. తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని స్పష్టం చేసారు. తన తొలి ప్రాధాన్యత సిద్దిపేట.. రెండో ప్రాధాన్యత బోధన్ గా ఉందని వెల్లడించారు. సామాజిక తెలంగాణయే తన ధ్యేయమని, 2029 ఎన్నికల్లో ఈ రెండు నియోజక వర్గాల్లో పోటీ చేస్తామని చెప్పిన కవిత.. ప్రజలు సూచించిన పేరునే తన పార్టీకి పెడతామని తేల్చి చెప్పా రు. తన కొత్త పార్టీ గురించి ప్రస్తుతం ప్రక్రియ కొనసా గుతుందని.. ఎన్నికల సంఘం వద్ద ప్రాసెస్ జరుగుతుందని వివరించారు. కాగా.. భవిష్యత్ లో బీజేపీ, బీఆర్ఎస్ ఉండదని కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారుతున్నాయి. ఎన్నికల వరకు తామే ప్రధాన ప్రతిప క్షమని కవిత చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న




సమయంలో ఒకప్పుడు మంత్రులు ఎర్రవల్లికి పోయేవారని.. ఇప్పుడు ఢిల్లీకి పోతున్నారని వ్యాఖ్యానించారు. కాగా... కవిత తాజా కార్యాచరణ గమనిస్తే.. బీఆ ర్ఎస్ లక్ష్యంగా పావులు కదుపుతున్నట్లు స్పష్టం అవుతోంది. హరీష్ నియోజకవర్గం ఎంపిక వెను క కవిత భారీ టార్గెట్ ఉన్నట్లు కనిపిస్తోంది.కవిత బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ అయిన నాటి నుంచి హరీష్ ను ప్రధానంగా టార్గెట్ చేస్తు న్నారు. సిద్ధిపేట ఎవరి జాగీరు కాదని ఈ సంద ర్భంగా కవిత కీలక వ్యాఖ్యలు చేసారు. సిద్దిపేట ప్రైవేట్ ప్రాపర్టీగా మార్చుకున్నారని గతంలోనే కవిత విమర్శించారు. 2028లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కవిత సిద్దిపేట నుంచి పోటీ చేయడం ఖాయమని తాజా వ్యాఖ్యలతో స్పష్టం అవుతోంది. అదే విధంగా కేసీఆర్ కుమార్తెగా సిద్దిపేట లో సెంటిమెంట్ వర్కౌట్ అవుతుందని భావిస్తున్నారు. అంతే కాదు ఎక్కువ సార్లు గెలిచినందువల్ల హరీష్ రావు మీద యాంటీ ఇంకెంబెన్సీ కూడా ఉందని అంటున్నారు. మొత్తానికి మాస్టర్ ప్లాన్ తోనే కవిత ముందుకు సాగుతున్నారనేది స్పష్టం అవుతోంది. అయితే... బీఆర్ఎస్, బీజేపీ పైన కవిత చేస్తున్న వ్యాఖ్యల వెనుక అసలు టార్గెట్ ఎవరనేది క్లారిటీ ఇస్తున్నారు. కొత్త పార్టీ ప్రకటన రాజకీయ ఇవ్వనున్నారు.

### ఏపీకి రావాల్సిన ఆదాయం చంద్రబాబు,

## సహచర మంత్రుల జేబుల్లోకి

### : వైఎస్ జగన్ ఆరోపణ




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్న ఆదాయం పురోగతి సాధించాల్సి ఉండగా తిరుగమనంలో ఉంటుందని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ఆ రోపించారు. రావాల్సిన ఆదాయం చంద్రబాబుహచర మంత్రుల జేబుల్లోకి వెళుతుండడం వల్ల రాష్ట్ర ఆదాయం తగ్గు తుందని విమర్శించారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు పాలన తీరును తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. చంద్రబాబు చెప్పేవన్నీ గారడీ లెక్కలేనని, పబ్లిసిటీ పీక్.. పర్ఫామెన్స్ వీక్ అంటూ ఎద్దేవా చేశారు. తప్పుడు లెక్కలతో తన డప్పు తానే కొట్టుకుంటున్నాడని ఆరోపించారు. కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ విడుదల చేసిన నివేదికలో ఆదాయం రాబడిలో ఏపీ 22 వ స్థానంలో ఉందని, చివరి నుంచి రెండోస్థానంలో ఉందని పేర్కొన్నారు. చంద్రబాబు అసమర్ధతే ఇందుకు కారణమని పేర్కొన్నారు.కేవలం రెండేళ్ల కాలానికి 1.97శాతం పెరుగుదల ఉందని ఆరోపించారు. చంద్రబాబు మాత్రం 2024-25లో 11.75 శాతంతో, 2025-26 10.75 శాతం అభివృద్ధితో దూసుకుపోతున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారని జగన్ విమర్శించారు. రాష్ట్రానికి ఆదాయం రావడం లేదని, తగ్గుదల మాత్రమే ఉందని వెల్లడించారు.మద్యం, ఇసుక, సిలికాన్ , ప్రభుత్వ భూములు ఎడాపెడా నచ్చిన వ్యక్తులకు దోచుకుపెడుతూ జేబులు నింపుకుంటున్నారని విమర్శించారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ పర్యటనలకు ప్రత్యేక హెలికాప్టర్, విమానాలున్నాయని, చేస్తున్నారని విమర్శించారు.

## చౌట్‌పల్లిలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

**నిజామాబాద్ జిల్లా 19 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** కమ్మర్ పల్లి మండలంలోని చౌట్‌పల్లి గ్రామ మున్నూరు కాపు పటేల్స్ సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం కార్యాలయంలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, దేశభక్తి నేటి తరానికి ఆదర్శమని కొనియాడారు. వేడుకల్లో భాగంగా గ్రామంలో మిఠాయిలు పంపిణీ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు నాయకులు పుప్పాల నిరంజన్, తోట శ్రీధర్, తోట రాజేశ్వర్, ఇట్టాంపేట రాజేష్, ఏశాల హన్మంతు, అరవింద్, పోతు గణేష్, మహేష్ పుప్పాల తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర విద్యా సంస్థల 13వ వార్షికోత్సవసంబరాలు..



**బజార్హాత్నూర్, ఫిబ్రవరి 19(డిడి9వార్త న్యూస్):-** శ్రీ రాజరాజేశ్వర విద్యాసంస్థల 13 వ వార్షికోత్సవం సంబరాలు గురువారం రోజు ఆ సంస్థ డిగ్రీ కళాశాల బజార్ హత్నూర్ మండలం లోని గిర్నూర్లోగ్రామంలో ఘనంగా నిర్వహించారు.కళాశాల కరస్పాండెంట్ సామల స్వర్ణలత జ్యోతి ప్రజ్వలన చేయగా విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు చేయించారు. ఇవి కనుల పండుగగాపలువురిని అలరించాయి. ఆదిలాబాద్ జిల్లాప్రత్యేకమైన "జానపదాల" పైన విద్యార్థులు చేసిన నృత్యాలు చూపరులను మంత్రముగ్ధుల్ని చేశాయి. ఛత్రపతి మహారాజ్ జయంతి సందర్భంగాకళాశాలలో చత్రపతి శివాజీ మహారాజ్ కు సంబందించినఅంశాలు పిల్లలకు అవగాహనాకల్పించి, ఆయన చిత్ర పటానికి పూజలు చేసి వేడుకలు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థుల్లో చదువుతోపాటు సాంస్కృతి, ఇతర కొత్త కొత్త కోణంలో విషయ పరిజ్ఞానం కల్గి ఉండాలని సూచించారు. సామజిక కార్యక్రమాల్లో కూడా పాలుపంచుకోవాలని, పరీక్షల సమయంలో ఇతర వ్యాపకాలను వదిలివేసి చదువు పైన దృష్టి పెట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ , అధ్యాపక బృందం, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## కోడిచర్ల గ్రామంలో విద్యుత్ శాఖ వారి ప్రజా బాట

**పోతంగల్ ఫిబ్రవరి 19(డిడి9 వార్త):** నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలోని కోడిచర్ల గ్రామంలో విద్యుత్ శాఖ ఏఈ యార్లగడ్డ రాజేష్ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం గురువారం నిర్వహించారు. రాజేష్ కుమార్ సార్ విద్యుత్ శాఖ ల ఇన్స్పెక్టర్ చిన్నబాబు సార్ మరియు అసిస్టెంట్ లైన్మెన్ విద్యుత్ శాఖ ఏఈ మాట్లాడుతూ సిబ్బంది గ్రామాల్లో పర్యటించి రోడ్డు క్రాసింగ్ ఫోల్ రోడ్ క్రాసింగ్ ఫోల్ విద్యుత్ సమస్యలను తెలుసుకొని కొన్ని సమస్యలను వెంటనే పరిష్కరించారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. రైతులు, గ్రామస్తులు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విద్యుత్ పొదుపు, తెగిపడిన విద్యుత్ వైర్లు, వంగిన స్తంభాలు, చెట్లు కరెంట్ తీగలు తగలడం వంటి సమస్యలను తెలిపి, చర్యలు చేపట్టారు. కొత్తగా రెండు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేసి, తీగలు అమర్చారు. విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే 1912 టోల్ ఫ్రీ నెంబర్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో లైన్ స్పెక్టర్ చిన్న బాబు, లైన్ మెన్ సాజిద్, గ్రామ సర్పంచ్ కవిత, గ్రామపంచాయతీ సెక్రెటరీ, గ్రామస్తులు,అధికారులు పాల్గొన్నారు.

## సాలూరలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

**బోధన్, నిజామాబాద్ జిల్లా 19 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** సాలూర మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. హిందూ సామ్రాజ్య స్థాపకుడు, వీర శివాజీ స్ఫూర్తిని చాటుతూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో యువకులు, భక్తులు వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసిన శివాజీ చిత్రపటానికి గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. భారతదేశ చరిత్రలో శివాజీ ఒక ధృవతార అని, అతి తక్కువ వయసులోనే స్వరాజ్య స్థాపన కోసం కంకణం కట్టుకుని మొఘలాయిల గుండెల్లో నిద్రపోయిన వీరుడని కొనియాడారు. కేవలం యుద్ధ తంత్రాలకే పరిమితం కాకుండా, మహిళలకు గౌరవం ఇవ్వడంలోనూ, సుపరిపాలన అందించడంలోనూ ఆయన పెట్టింది పేరని గుర్తు చేశారు. నేటి తరం యువత శివాజీ జీవిత చరిత్రను చదివి, ఆయనలోని క్రమశిక్షణ, ధైర్యం మరియు దేశభక్తిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎటువంటి ర్యాలీలు, ఆర్భాటాలు లేకపోయినప్పటికీ, యువత స్వచ్ఛందంగా తరలివచ్చి శివాజీ ఆశయాలను స్మరించుకోవడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో స్థానిక రాజకీయ నాయకులు, హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జెండా గద్దెను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి






**బజార్హత్నూర్, ఫిబ్రవరి 19(డిడి9వార్త న్యూస్):-** బజార్హత్నూర్ మండల కేంద్రంలో గురువారం రోజు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ రాజ్యాంగ నిర్మాత డా,,బి ఆర్ అంబేద్కర్కునివాళులుఅర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బజార్ హత్నూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద గత 30 సంవత్సరాలుగా జూలై 7 తారీఖున ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో2025 జులై నెలలో జెండా గద్దెను మెరుగులు దిద్దుతున్న సందర్భంగా అర్ధరాత్రి ఒక సామాజిక వర్గంకు చెందిన కొంతమంది వ్యక్తులు రాత్రి సమయంలో గద్దె కూలగొట్టారని, అది తెల్సిన వెంటనే తాము పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అయిన ఇప్పటి వరకు స్టేషన్ అధికారులు చర్యలు తీసుకోకుండా స్థానిక ఎస్సై నిర్లక్ష్యం చేశారనిఆరోపించారు. పోలీసు ఉన్నత అధికారులు ఈ సంఘటన పట్ల చొరవ తీసుకొని నిర్లక్ష్యంవహించిన ఎస్సైని, మా జాతి ఆత్మగౌరవ జెండా గద్దెను కూలగొట్టిన ఆ వ్యక్తులను తక్షణమే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామనితెలిపారు. లేనిపక్షంలో ఉద్యమ కార్యచరణ తీసుకొని చర్యలు చేపట్టేశీత వరకు ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ బజార్ హత్నూర్ మండల అధ్యక్షులు గోధుమల అనిల్ మాదిగ, సీనియర్ నాయకులు ఓడ్డేపల్లి గంగయ్య, బెక్కం నరసింహులు, దొమ్మటి అశోక్, గోనేకర్ తుకారాశీ సూర్యవంశీ బాలాజీ,పెంట హనుమాన్లు,ఆశన్న, కూరెల్లి రామకృష్ణ, సామెర్ల రాజు, గోధుమల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షానే బీఆర్ఎస్ పోరాటం

- భీమ్‌గల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- పెండింగ్ పనులు, బస్ డిపోపై ప్రభుత్వం స్పందించాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



**నిజామాబాద్ జిల్లా 19 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** మున్సిపల్ ఎన్నికల తీర్పును శిరసావహిస్తామని, గెలుపోటములతో సంబంధం లేకుండా బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజాపక్షాన నిలబడి పోరాడుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం భీమ్‌గల్ పట్టణంలోని ఎల్.జె ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యకర్తల సమావేశం అనం తరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించిన ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయల నిధులతో భీమ్‌గల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. పట్టణంలోని 80 శాతం గల్లీల్లో సీసీ, బీటీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టాం. మెయిన్ రోడ్లకు సెంట్రల్ లైటింగ్, డివైడర్ల ఏర్పాటుతో ఆధునీకరించామని, రూ. 40 కోట్లతో 100 పడకల ఆసుపత్రి, రూ. 6 కోట్లతో నూతన మార్కెట్ భవనాలను మంజూరు చేసి మెజారిటీ పనులు పూర్తి చేసినట్లు వెల్లడించారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ శ్మశాన వాటికల అభివృద్ధికి, లింబాద్రి గుట్ట పునరుద్ధరణకు కోట్ల రూపాయలు వెచ్చించామని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మరియు కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు రాజకీయం పక్కన పెట్టి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని వేముల డిమాండ్ చేశారు. ఇప్పటికే 80 శాతం పూర్తయిన 100 పడకల ఆసుపత్రిని, 70 శాతం పూర్తయిన మార్కెట్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని, భీమ్‌గల్ ప్రజలకు రవాణా సౌకర్యంగా ఉన్న బస్ డిపోను ఇటీవల మూసివేయడం సరికాదని, దాన్ని వెంటనే తెరిపించి బస్సులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. గతంలో తాము మంజూరు చేసిన రూ. 11.5 కోట్ల నిధులతో ఆగిపోయిన పనులను గెలిచిన కౌన్సిలర్లు బాధ్యతగా పూర్తి చేయించాలి. ప్రతిపక్షంగా మా పోరాటం ఆగదు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు, ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే వరకు ప్రజల గొంతుకగా నిలబడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## వానర సేన యూత్ అ ధ్వర్యం లో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**బజార్ హత్నూర్, ఫిబ్రవరి 19(డిడి 9వార్త న్యూస్):-**ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలంలోని దేగామ గ్రామంలో శివాజీ చౌక్ లోగురు వారం రోజు శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు'వానర సేన యూత్' సభ్యుల అధ్వర్యంలో ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో వానర సేన యూత్ సభ్యులతో పాటు గ్రామపెద్దలు,యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు





**ఆదిలాబాద్ జిల్లా బోథ్ : డిడి 9 వార్త న్యూస్ ) :**సోనాల మండల కేంద్రంలో మహోన్నత వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పుష్ప మాలలు అర్పించి ఘనంగా నివ్వాళ్ళు అర్పించారు

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువత, పెద్దలు, పెద్ద సంఖ్యలో పాల్గొని శివాజీ మహారాజ్ చూపిన ధైర్యం, నాయకత్వం, ధర్మ పరిరక్షణ మార్గాన్ని స్మరించుకున్నారు. మహారాజ్ వీర త్వం, స్వాభిమాన భావం, ప్రజల కోసం చేసిన త్యాగాలు యువ తకు స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు పేర్కొన్నారు.అలాగే ఉరి గ్రామ ప్రజలు మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మొట్టమొదటి శివాజీ మహారాజ్ విగ్రహం సోనాల మండల కేంద్రంలోనే నెలకొల్పిన గౌరవం తమ ప్రాంతానికే దక్కిందని గర్వంగా తెలిపారు. ఇది స్థానిక ప్రజల దేశభక్తి, చారిత్రక చైతన్యానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు.సోనాల మండల కేంద్రంలో ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువత, పెద్దలు, పెద్ద సంఖ్యలో పాల్గొని శివాజీ మహారాజ్ చూపిన ధైర్యం, నాయకత్వం, ధర్మ పరిరక్షణ మార్గాన్ని స్మరించుకున్నారు. మహారాజ్ గారి వీరత్వం, స్వాభిమాన భావం, ప్రజల కోసం చేసిన త్యాగాలు యువతకు స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ ఆశయాలు ప్రతి తరానికి మార్గదర్శకమని, ధర్మం కోసం నిలబడే ధైర్యం ప్రతి ఒక్కరిలో ఉండాలని సభలో పాల్గొన్నవారు తెలియచేశారు . ఈ వేడుకలు ఆధ్యాత్మికత, దేశభక్తి, చారిత్రక గౌరవం కలగలిపిన విశేషంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఉరి గ్రామ పెద్దలు సుభాష్ సూర్య, కోతల్కర్ శంకర్,హరీష్ , పరమేశ్వర్, తుల సదానందం,గ్రామ యువత,గ్రామప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా శివాజీ జయంతి వేడుకలు





**బీర్కూర్, ఫిబ్రవరి 19(డిడి9 వార్త):**బీర్కూర్,బరంగేడ్గి గ్రామాలలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని యువత, పెద్దలు, ప్రజలు కలిసి శివాజీ ధ్వజస్థంభం వద్ద శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన వీరత్వం, పరిపాలనా ప్రతిభను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ దేశ చరిత్రలో గొప్ప యోధుడిగా నిలిచారని పేర్కొన్నారు. మరాఠా సామ్రాజ్య స్థాపకుడైన ఆయన జన్మదినాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 19న శివాజీ జయంతిని జరుపుకుంటారు. 1630లో జన్మించిన శివాజీ మహారాజ్ ధైర్యం, నాయకత్వం, స్వరాజ్య భావనతో ప్రజలకు స్ఫూర్తినిచ్చిన నాయకుడిగా గుర్తింపు పొందారు.వేడుకలలో గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్రిడ్జి మరమ్మత్తులు చేయాలి ప్రజా ప్రతినిధులు స్పందించాలి



**ఆదిలాబాద్ జిల్లా బోథ్ : (డిడి 9 వార్త ) :**బోథ్ గ్రామంలోని పెద్దవాగు పై ఉన్న బ్రిడ్జి ఇటీవల కుంగిపోవడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రతిరోజూ రైతులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు మరియు అత్యవసర సేవల వాహనాలు ఈ బ్రిడ్జి ద్వారా రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రస్తుతం బ్రిడ్జి చివరి భాగం దెబ్బతిన్న పరిస్థితిలో ఉండటంతో ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉంది.ఈ సమస్యను వెంటనే గుర్తించి సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుని బ్రిడ్జికి మరమ్మతులు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము. రాకపోకలకు అంతరాయం కలగకుండా తాత్కాలిక ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని కూడా కోరుతున్నాము.ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించాలని విజ్ఞప్తిని వ్యక్తం చేశారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మదన్ మోహన్





**ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 19(డిడి9 వార్త):** ఎల్లారెడ్డి నియోజకవర్గం తాడ్వాయి మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశానికి శివాజీ మహారాజ్ చేసిన సేవలు, ఆయన ధైర్యసాహసాలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో దేశభక్తి, ధర్మనిరతి విలువలను ఆయన జీవితం ప్రతిబింబిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలు, సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం





**కామారెడ్డి, ఫిబ్రవరి 19(డిడి9 వార్త):** తెలంగాణ రాష్ట్ర మహిళా డిగ్రీ కళాశాల, మర్కల్‌లో గురువారం వేసవి కాలంలో దొంగతనాల నివారణ, ప్రేమ మోసాలు, యువత పెడదారి, సైబర్ నేరాలు తదితర సామాజిక అంశాలపై పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎం. రాజేష్ చంద్ర ఆదేశాల



మేరకు, ఎస్ఎస్ నగర్ సబ్ ఇన్స్పెక్టర్ పుష్పరాజ్ సూచనలతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియా వేదికలు అయిన ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వాడకంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100కు కాల్ చేయాలని, సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1930, షీ టీమ్ సహాయం కోసం 8712686094ను సంప్రదించాలని వివరించారు.
పోలీస్ కళాబృందం ఇన్‌చార్జ్ హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ యు. శేషరావు, పీసీ సాయిలు మాటలు, పాటల ద్వారా విద్యార్థినుల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుభాషిణి, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మహిళలకు రూ.2,500, పింఛన్ల పెంపు - ముహూర్తం ఫిక్స్




**బజార్హత్నూర్, ఫిబ్రవరి 19(డిడి9వార్త న్యూస్):-**సీఎం రేవంత్ మరో ఎన్నికల హామీ అమలు దిశగా కసరత్తు చేస్తున్నారు. కాంగ్రెస్ ఏర్పాటు అయిన తరువాత వరుసగా పథకాలను అందిస్తున్నారు. ఇప్పుడు, పెండింగ్ లో ఉన్న రెండు పథకాలను అమలుకు సిద్దమవుతున్నారు.మహిళలకు రూ 2, 500, పెన్షన్లు 4 వేలకు పెంపు పైన ప్రకటనకు తుది కసరత్తు చేస్తున్నారు. ఈ మేరకు ఈ నెల 28న అసెంబ్లీలో ప్రవేశ పెట్టే బడ్జెట్ లో ప్రకటన దిశగా చర్చలు సాగుతున్నట్లు సమాచారం. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 26 నుంచి ప్రార ంభం కానున్నాయి. 28న 2026-27 వార్షిక బడ్జెట్ ను ప్రభు త్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టనుంది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసం గించ నున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఈసారి సభను 10 నుంచి 15 రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచి స్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ రూపకల్పనపై సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది.ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో శాఖలవారీగా ప్రీ బడ్జెట్ సమావేశాలను పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. ఈసారి బడ్జెట్‌లో సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. రైతు సంక్షేమం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి ఆరు గ్యారంటీల అమలుకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉంది.పెండింగ్ హామీల అమలుకు నిధుల కేటాయింపుఅధికారంలోకి వచ్చి రెండున్నారేళ్లు పూర్తి కానుండటంతో... ప్రభుత్వం పెండింగ్ హామీల అమలు దిశగా కసరత్తు చేస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ 2, 500 .. అదే విధంగా పెన్షన్ రూ 4,000 కు పెంపు పైన ప్రకటన ఉండే అవకాశం కనిపిస్తోంది. అదే విధంగా.. కొత్త సంక్షేమ పథకాలు, నీటిపారుదల, మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారిం చనుంది. ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో పెన్షన్ల విషయంలో కీలక నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఇక, ఈనెల 23న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది.ఈ కేబినెట్‌లో బడ్జెట్ సమావేశాలపై అధికారిక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సంక్రాంతి సమయంలోనే ఈ రెండు పథకాల అమలు పైన ప్రకటన ఉంటుందని భావించారు. అయితే, ఆర్థిక పరిస్థితుల కారణంగా ఆలస్యం అయింది. త్వరలో జెడ్పీ ఎన్నికలతో పాటుగా మూడు కార్పోరేషన్లు గా విభజించిన గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో... సంక్షేమంతో పాటుగా పెండింగ్ హామీల అమలు పైన బడ్జెట్ లో ప్రకటన చేసేందుకు కసరత్తు జరుగుతోంది. ఈ నేపథ్యం లో బడ్జెట్ పైన రాజకీయంగానూ ఆసక్తి నెలకొంది.

# కోనాపూర్‌లో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు





**బాన్సువాడ, ఫిబ్రవరి 19(డిడి9 వార్త):** కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం కోనాపూర్ గ్రామంలో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎల్లగోని కిష్టవ్వ శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా యువకులు గ్రామ ప్రధాన వీధులలో డీజే చప్పుళ్ల మధ్య దేశభక్తి నినాదాలతో శోభాయాత్ర నిర్వహించారు. జెండాలు, బ్యానర్లు, కాషాయ పతాకాలతో గ్రామమంతా ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది. యువత శివాజీ జైకారాలతో ఊరంతా మార్మోగించగా, దేశభక్తి గీతాల మధ్య ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ స్వరాష్ట్ర స్థాపన కోసం కృషి చేసిన శివాజీ మహారాజ్ పరిపాలన దక్షత, ధైర్యసాహసాలు, యుద్ధ వ్యూహాలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని పేర్కొన్నారు.
శత్రువులపై అజేయస్ఫూర్తితో పోరాడి స్వరాజ్యాన్ని స్థాపించిన మహనేతగా ఆయనను కొనియాడారు. యువత దేశభక్తి, ఐక్యత భావాలతో ముందుకు సాగుతూ



శివాజీ ఆశయాలను ఆచరణలో పెట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. సమాజ సేవలో ముందుండి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దిల్ రాజ్ గౌడ్, ఉపసర్పంచ్ బంజ నాగభూషణం, మాజీ ఎంపిటిసి జెట్టి హనుమాన్లు, విడిసి చైర్మన్ జెట్టి మొగలాకర్ రావు, చాకలి సాయిబాబా, వసంత్ రావు, సాయిబాబా శ్రీనివాస్, బాల్రాజ్ గౌడ్, వేదిందర్, శంకర్, రవీందర్ గౌడ్, సురేష్, కాశీరాం, సంతోష్, రతన్, గణేష్, సాయినాథ్, సురేందర్ రావు, భుజంగం, సాయిరాం, ప్రతాపరెడ్డి, విట్టల్ తదితరులు, గ్రామ ప్రజలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై రెవెన్యూ దాడులు : రెండు వాహనాల సీజ్

**బోధన్, నిజామాబాద్ జిల్లా 19 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** సాలూర మండలంలోని మందర్న శివారులో గల మంజీరా నది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాలీ ఆటోలను రెవెన్యూ అధికారులు గురువారం సాలూర శివారులో పట్టుకున్నారు. ఇన్ఛార్జ్ తహశీల్దార్ అనుష తెలిపిన వివరాల ప్రకారం.. మందర్న మంజీరా నదీ పరివాహక ప్రాంతం నుంచి ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో రెవెన్యూ సిబ్బంది నిఘా పెట్టారు. మందర్న నుంచి ఇసుక లోడుతో వస్తున్న వాహనాలను సాలూర శివారులో అడ్డుకుని తనిఖీ చేయగా, ఎటువంటి అనుమతులు లేవని తేలింది. దీంతో రెండు ట్రాలీ ఆటోలను స్వాధీనం చేసుకుని స్థానిక పోలీస్



స్టేషన్‌కు తరలించారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తే వాహనాలను సీజ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హెచ్చరించారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశం




**కామారెడ్డి, ఫిబ్రవరి 19(డిడి9 వార్త):** ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మిస్తున్న మరుగుదొడ్ల స్థితిగతులు, అంగన్‌వాడీ భవనాలు, మరుగుదొడ్ల నిర్మాణం--పరిరక్షణ, గ్రామపంచాయతీ భవనాల పురోగతి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న వరద నివారణ పనులు,ఈజీఎస్ పనుల అమలు తీరుపై గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష నిర్వహించిన కలెక్టర్, మండల స్థాయి అధికారుల పనితీరుపై ఆరా తీశారు. నిర్లక్ష్యం లేకుండా నిర్మాణ పనులను వేగవంతం చేసి 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.పాఠశాలల్లో మరుగుదొడ్ల ప్రస్తుత స్థితి, వినియోగం, పరిశుభ్రత, తాగునీటి సదుపాయాలపై అధికారులను ప్రశ్నించి విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించేలా మరుగుదొడ్లను నిర్మించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.



అవసరమైన మరమ్మతులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల ఏర్పాటు, నిర్మాణంలో ఉన్న భవనాలను గడువులోపు పూర్తి చేయాలని, పూర్తయిన భవనాల్లో నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని తెలిపారు.

గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పురోగతిని పరిశీలిస్తూ పెండింగ్ పనులను వేగవంతం చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రాథమిక సదుపాయాలతో భవనాలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుని గ్రామపంచాయతీ వారీగా పురోగతిని నమోదు చేయాలని సూచించారు.అదేవిధంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న వరద నివారణ పనులు,ఈజీఎస్ పనుల అమలు తీరుపై వివరాలు తెలుసుకొని పనుల నాణ్యత, కార్మికులకు సమయానికి వేతనాల చెల్లింపు, పారదర్శకతపై దృష్టి సారించాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రక్షణ చర్యలు సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు.సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డివోసురేందర్,డిడబ్ల్యూవో ప్రమీల, డిఈవో, సీడీపీఓలు, డీపీవో, డిఎల్పివో, ఈఈ లు/డిఈ లు/ఏఈ లు (పిఆర్), ఈఈ (టిజీడబ్ల్యూఐడిసి), సీపీఓ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలి.. సేవల్లో అలసత్వం వద్దు

**- వివిధ శాఖల పనితీరును సమీక్షించిన మండల ప్రత్యేక అధికారి**





**బోధన్, నిజామాబాద్ జిల్లా 19 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలని, క్షేత్ర స్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సాలూర మండల ప్రత్యేక అధికారి, పరిశ్రమల శాఖ ఏడీ వై.రామసుబ్బారెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని సాలూర, అచన్‌పల్లి పరిధిలో ఆయన సుడిగాలి పర్యటన చేపట్టారు. విద్య, వైద్యం, గృహనిర్మాణం వంటి కీలక విభాగాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సాలూర ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించారు. వంట గది శుభ్రతను చూసి సంతృప్తి వ్యక్తం చేస్తూనే, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. అనంతరం మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ నివాస పాఠశాలలోని పాఠశాలలోని వసతి గదులు, తాగునీటి సౌకర్యాలను పరిశీలించి, విద్యార్థుల చదువుపై ఉపాధ్యాయులతో ఆరా తీశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన సందర్భంలో రోగుల రికార్డులను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, సామాన్యులకు మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్ రాజ్‌కుమార్ కు సూచించారు. మందుల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకమైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని ఆయన క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. హౌసింగ్ ఏఈ శివతో కలిసి నిర్మాణ దశలను పరిశీలించి, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బిల్లుల చెల్లింపులు, సాంకేతిక సహకారం అందించాలని పేర్కొన్నారు. గ్రామంలో పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శికి కీలక సూచనలు చేశారు. ఈ పర్యటనలో ఎంపీడీఓ హెచ్.శ్రీనివాస్, మండల విద్యాధికారి రాజీ మం జుష, వైద్యాధికారి రాజ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి దయాకర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ శివ ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# సమానత్వంతోనే సమాజ వికాసం






**- లింగ వివక్షకు వ్యతిరేకంగా బాలురకు ప్రత్యేక శిక్షణ**

**నిజామాబాద్ జిల్లా 19 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** సమాజంలో స్త్రీ, పురుషుల మధ్య సమానత్వం ఉన్నప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమని ఆ దిశగా యువత అడుగులు వేయాలని నిపుణులు పిలుపునిచ్చారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో -- బేటి పడావో కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహకారంతో భీంగల్ లోని మైనారిటీ బాలుర నివాస పాఠశాలలో గురువారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఏఆర్ విద్యా సంస్థ ప్రతినిధుల ఆధ్వర్యంలో యువ కిశోర బాలురకు లింగ సమానత్వం అనే అంశంపై ఈ శిక్షణ సాగింది. ఈ సందర్భంగా శిక్షకులు అపర్ణ మాటా్లడుతూ.. సమాజంలో వేళ్లూనుకున్న లింగ వివక్షను ఉదాహ రణలతో వివరించారు. బాల్యం నుంచే ఆడ, మగ అనే తేడా లేకుండా పరస్పర గౌరవం, సమాన హక్కులు కలిగి ఉండాలని సూచించారు. మహిళలు, బాలికలపై జరుగుతున్న హింసను నివారించడంలో బాలుర పాత్ర ఎంతో కీలకమని, వివక్ష లేని సమాజ నిర్మాణానికి యువత నడుం బిగించాలని కోరారు. లింగ సమానత్వంతో పాటు ప్రస్తుత కాలంలో యువత పెడదోవ పట్టకుండా ఉండటానికి మాదకద్రవ్యాల దుర్విని యోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. అలాగే బాలలపై జరుగుతున్న లైంగిక దాడుల నిరోధక చట్టం (పోక్సో) పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వంటి సామాజిక రుగ్మతలను రూపుమాపడంలో సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. య ువత బాధ్యతాయుతంగా వ్యవహరి ంచిన ప్పుడే సామాజిక మా ర్పు సాధ్యమవుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకం (ఐసీ డీఎస్) పర్యవేక్షకులు శారద, విజయరాణి, పాఠశాల ప్రధా నాచార్యులు, సిబ్బందితో పాటు జిల్లా మహిళా సాధికారత కేంద్రం ప్రతినిధులు స్వప్న, సౌమ్య, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రత్యేక కమిషనర్ సి.హెచ్. ప్రియాంక



**కామారెడ్డి, ఫిబ్రవరి 19(డిడి9 వార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జి.ఓ ఎంఎస్ నం. 252 ప్రకారం రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు సమాచార ఌ ప్రజా సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సి. హెచ్. ప్రియాంక తెలిపారు.

ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, ఫ్రీలాన్స్ మరియు అనుభవజ్ఞులైన జర్నలిస్టులు ఈ నెల 9వ తేదీ నుండి ప్రత్యేక పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. దరఖాస్తు స్వీకరణ మరియు కార్డుల జారీ ప్రక్రియ రోలింగ్ ప్రాతిపదికన కొనసాగుతుందని వెల్లడించారు.దరఖాస్తు సమయంలో సాంకేతిక సమస్యలు ఎదురైతే, అభ్యర్థులు కార్యాలయ వేళల్లో (ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు) మీడియా రిలేషన్స్ వింగ్‌ను 9154170881 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

# టీజీపీఏ కామారెడ్డి జిల్లా కమిటీ రద్దు



**బాన్సువాడ, ఫిబ్రవరి 19(డిడి9 వార్త):** తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టీజీపీఏ) కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు మరియు జిల్లా కార్యవర్గాన్ని పరిపాలనా కారణాలు, ఇతర అనివార్య పరిస్థితుల దృష్ట్యా గురువారం నుండి అమల్లోకి వచ్చే విధంగా రద్దు చేసినట్లు జిల్లా ఇంచార్జి బేగరి సాయిలు (బండ రెంజల్) తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీ రద్దు అనంతరం కొత్త కమిటీ నియా మకం లేదా ఎన్నికలు త్వరలో నిర్వహిఌచబడనున్నట్లు పేర్కొన్నారు. అప్పటి వరకు అవసరమైన పరిపాలనా వ్యవహారాలను తాత్కాలిక బాధ్యతదారులుగా బేగరి సాయిలు, ఏరోళ్ల ప్రేమ్ కుమార్ నిర్వహిస్తారని వెల్లడించారు.అన్ని సభ్యులు ఈ నిర్ణయాన్ని గమనించి సహకరించవలసిందిగా కోరినట్లు తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరకాల విజయ కుమారి ఒక ప్రకటనలో తెలిపారని ఆయన పేర్కొన్నారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలపై సిఎస్ ఌ డీఓ సమావేశం





**కామారెడ్డి, ఫిబ్రవరి 19(డిడి9 వార్త):** మార్చి--2026లో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి సిఎస్ ఌ డీఓ సమావేశం కలెక్టరేట్‌లోని ఐఓడీసీలో జరిగింది.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ డిప్యూటీ సెక్రటరీ పద్మ పాల్గొన్నారు.సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన అధికారులు సిఎస్, డీఓలు మరియు కస్టోడియన్లు విధి విధానాలను ఖచ్చితంగా అనుసరించి పరీక్షలను నిర్వహించాలని సూచించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సెక్షన్ 144 అమలు చేయనున్నట్లు తెలిపారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో అన్ని జిరాక్స్ కేంద్రాలను మూసివేయనున్నట్లు వెల్లడించారు.ఈ పరీక్షలకు మొదటి సంవత్సరం విద్యార్థులు 9,013 మంది, రెండవ సంవత్సరం విద్యార్థులు 8,940 మంది హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ కార్డుల జారీ

**-ప్రత్యేక కమీషనర్ శ్రీమతి సి. హెచ్. ప్రియాంక**



**బజార్హత్నూర్, ఫిబ్రవరి 19(డిడి9వార్త న్యూస్):-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జి ఓ ఎం ఎస్ నం. 252 ప్రకారం రాష్ట్రంలోని అర్హులైన వారికీ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్న ట్లుతెలంగాణ రాష్ట్రసమాచార ఌ ప్రజా సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ శ్రీమతి సి. హెచ్. ప్రియాంక తెలిపారు.ఈ నెల 9వ తేదీ నుండి ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, ఫ్రీలాన్స్ మరియు అనుభవజ్ఞులైన జర్నలిస్టులు ప్రత్యేక పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలియజేశారు. దరఖాస్తు మరియు జారీ ప్రక్రియ రోలింగ్ ప్రాతిపదికన కొనసాగుతుంది.దరఖాస్తు చేసుకునేటప్పుడు ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే, లిదరఖాస్తుదారులు కార్యాలయ వేళల్లో (ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 వరకు) 9154170881 నంబర్‌లో మీడియా రిలేషన్స్ వింగ్‌ను సంప్రదించవచ్చు. అని కమీషనర్ తెలిపారు

# కల్లూరు గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**పోతంగల్, ఫిబ్రవరి 19 (డిడి9వార్త):** నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలోని కల్లూరు గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. భారతీయ వీరత్వానికి, పౌరుషానికి ప్రతీకగా భావించే శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.గ్రామ యువకులు, పెద్దలు కలిసి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామ నడిబొడ్డున కాషాయ జెండాను ఆవిష్కరించి "జై శివాజీ... జై భవాని" నినాదాలతో కల్లూరు పురవీధులు మారుమోగించేశారు.జెండా ఆవిష్కరణ అనంతరం శివాజీ మహారాజ్ చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు. గ్రామ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో యువత పెద్ద ఎత్తున పాల్గొని ఆయన పోరాటాలను, ఆశయాలను స్మరించుకున్నారు. హిందూ ధర్మ రక్షణలో శివాజీ చూపిన ధైర్యసాహసాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెన్నూరి రాంరెడ్డి, విలేజ్ కమిటీ అధ్యక్షుడు పాశం బాలకృష్ణ, గ్రామ పెద్దలు మక్కయ్య, మేత్రి చరణ్, శివాజీ యూత్ అధ్యక్షుడు గొల్ల రాకేష్, చరణ్, మల్లేష్, గంగాధర్, విజయ్, విట్టల్, నిరడి సాయికుమార్, వెంకటేష్, గంగారాం, హనుమాన్ మాలధారణ స్వాములు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల్లో వేగం పెంచాలి: ఎంపీడీఓ సంతోష్ కుమార్



**నిజామాబాద్ జిల్లా 19 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** భీంగల్ మండలంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధి, ఉపాధి హామీ పథకం అమలుపై ఎంపీడీఓ సంతోష్ కుమార్ గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో మాట్లాడిన ఆయన.. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిపై దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు తగ్గుముఖం పట్టడంతో గ్రామీణ ప్రాంత కూలీలకు ఉపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని ఎంపీడీఓ సూచించారు. ప్రతి గ్రామంలో ఉపాధి పనుల వేగాన్ని పెంచాలి. కనీసం వంద మంది కూలీలు హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు. నర్సరీల నిర్వహణలో అజాగ్రత్త వహించరాదని, ప్రజలకు ఉపయోగపడే మొక్కలను పెంచాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యత పథకమైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని సిబ్బందిని కోరారు. గ్రామాల్లో ఇంటి పన్నుల వసూళ్లను ముమ్మరం చేయాలని, ఈ నెల ఆఖరు నాటికి 100 శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించారు. అవసరమైతే ఇతర సిబ్బంది సహకారం తీసుకొని వసూళ్ల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. విధుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏపీఓ జి.నర్సయ్య, ఎంపీఓ జావిద్ ఆలీ, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, కారోబార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హంగర్గా గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**పోతంగల్, ఫిబ్రవరి 19 (డిడి9వార్త):** నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం హంగర్గా గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.గ్రామ యువకులు, పెద్దలు కలిసి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామ నడిబొడ్డున కాషాయ జెండాను ఆవిష్కరించి "జై శివాజీ... జై భవాని" నినాదాలతో హంగర్గా పురవీధులు మారుమోగించేశారు.జెండా ఆవిష్కరణ అనంతరం శివాజీ మహారాజ్ చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు. గ్రామ ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీలో యువత పెద్ద ఎత్తున పాల్గొని ఆయన పోరాటాలను, ఆశయాలను స్మరించుకున్నారు. హిందూ ధర్మ రక్షణలో శివాజీ చూపిన ధైర్యసాహసాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరడీ ఉదయ్ భాస్కర్, ఉప సర్పంచ్ గోపి, బజరంగ్, శంకర్, సురేష్, శ్రీకాంత్, శివరామ్, సందీప్, లక్ష్మణ్ సెట్, బాగాయ్య, కటికల సాయిలు, పండరి, ప్రశాంత్, వెంకటి, మారుతి, డి.ఎస్.పి సాయిలు, కిరాణా రాజు, సాయి, పుట్టి శంకర్, గణేష్, రాజు తదితర గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎడపల్లి రైల్వే స్టేషన్‌ను పునరుద్ధరించాలి



**బోధన్, నిజామాబాద్ జిల్లా 19 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** ఎడపల్లి రైల్వే స్టేషన్‌ను వెంటనే పునరుద్ధరించి, ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని సర్పంచ్ కందగట్ల రాంచందర్ కోరారు. గురువారం ఆయన అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ రామారావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... దశాబ్దాలుగా ఈ రైల్వే స్టేషన్ ఎటువంటి అభివృద్ధికి నోచుకోక వెలవెలబోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాట్‌ఫారమ్‌ల ఆధునీకరణతో పాటు, మరిన్ని రైళ్లు ఇక్కడ ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఏడీఆర్ఎం సానుకూలంగా స్పందిస్తూ స్టేషన్ పునరుద్ధరణకు త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని సర్పంచ్ వెల్లడించారు.

# నేడు హున్సలో ధ్వజస్తంభ ప్రాణ ప్రతిష్టాపన

**బోధన్, నిజామాబాద్ జిల్లా 19 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** సాలూర మండలం హున్స గ్రామంలో గల శ్రీ సోమేశ్వర ఆలయంలో నేడు ధ్వజస్తంభ ప్రాణ ప్రతిష్టాపన మహోత్సవం జరగనుంది. ఈ ఆధ్యాత్మిక వేడుక కోసం ఆలయ కమిటీ, గ్రామస్తులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శుక్రవారం ఉదయం 7 గంటల నుండి బేట్ మోగ్రా పీఠాధిపతి శ్రీ ష.బ్ర. 108 సిద్ధ దయాల్ శివాచార్య మహారాజ్ దివ్య సమక్షంలో యజ్ఞ యాగాదులు, హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. అనంతరం వేద మంత్రోచ్ఛారణల మధ్య ధ్వజస్తంభ ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. రాత్రి 7 గంటలకు మల్లయగిరి, దేగలమాడి ఆశ్రమ పీఠాధిపతి పూజ్యశ్రీ డా. బసవలింగ అవధూత మహారాజ్ గారిచే విశేష ఆధ్యాత్మిక ప్రవచనం ఉంటుంది. బోధన్, సాలూర మండలాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ ఉత్సవాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ కోరింది.

# విద్యార్థుల మేధస్సుకు ఆవిష్కార్ వేదిక

**- సృజనాత్మకతకు వైజ్ఞానిక ప్రదర్శనలే దిక్సూచి: కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**నిజామాబాద్ జిల్లా 19 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** విద్యార్థుల్లో నిబిడీకృతమై ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు, వారిని రేపటి తరం పరిశోధకులుగా తీర్చిదిద్దేందుకు వైజ్ఞానిక ప్రద ర్శనలు ఒక గొప్ప వేదికని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉద్ఘాటించారు. గురువారం జిల్లా కేంద్రంలోని నవ్య భారతి గ్లోబల్ స్కూల్ ఆవరణలో ఆవిష్కార్ - యంగ్ ఇన్నో వేటర్స్ ఇన్ యాక్షన్ పేరిట నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వైజ్ఞానిక నమూనాలను ఆమె ఎంతో ఆసక్తితో తిలకించారు. ప్రతి స్టాల్ వద్ద ఆగి, విద్యార్థులతో ముచ్చటించి, వారు చేసిన ప్రయోగం వెనుక ఉన్న ఉద్దేశాన్ని, దాని పనితీరును అడిగి తెలుసుకున్నారు. చిన్న వయసులోనే సామాజిక సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు చూపడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టి ప్రస్తుత సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లకు అద్దం పట్టేలా అనేక నమూనాలను ప్రదర్శించారు. పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టే సాధనాలు, వ్యర్థాల నిర్వహణ పద్ధతులు మరియు పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా సోలార్ వినియోగంపై రూపొందించిన ప్రాజెక్టులు భవిష్యత్తు అవసరాలను గుర్తు చేశాయి. లాభదాయకమైన కూరగాయల పంటల సాగు, నీటి పొదుపు పద్ధతులపై విద్యార్థులు చూపిన అవగాహన అభినందనీయం. సూర్య గడియారం పనితీరుతో పాటు అంతరిక్ష పరిశోధనలపై రూపొందించిన నమూనాలు విద్యార్థుల శాస్త్రీయ జిజ్ఞాసకు నిదర్శనంగా నిలిచాయి. ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకత, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించే స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం మార్కులు, ర్యాంకుల కోసం తరగతి గది పాఠాలకే పరిమితం కాకూడదని హితవు పలికారు. ప్రయోగాత్మక విద్య ద్వారానే లోతైన అవగాహన వస్తుందని, ఇలాంటి సైన్స్ ఫేర్లు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని అన్నారు. విద్యార్థులను పరిశోధనల దిశగా ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నవ్యభారతి పాఠశాల యాజ మాన్యాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో జిల్లా వ్యాప్తంగా మరిన్ని పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వ హించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్య్ర కవ ంలో పాఠశాల కరస్పాండెంట్ సంతోష్, శ్రీదేవి, ప్రిన్సిపాల్ ఆం థోని, లత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడల్లో భవిత చిన్నారుల జోరు

**- నిజామాబాద్ జిల్లా విద్యార్థుల ప్రతిభ**
**- మెడల్స్ సాధించిన విజేతలను అభినందించిన కలెక్టర్**





**నిజామాబాద్ జిల్లా 19 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు క్రీడా మైదానంలో సత్తా చాటారు. హైదరాబాద్‌లో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో నిజామాబాద్ జిల్లాకు చెందిన భవిత కేంద్రాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. విజేతలుగా నిలిచిన చిన్నారులు గురువారం కలెక్టోరేట్‌లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులు సాధించిన మెడ`ల్స్, ప్రశంసా పత్రాలను పరిశీలించి, వారిని పేరుపేరునా అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో భవిత కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. సాధారణ విద్యార్థులతో సమానంగా వీరికి అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందిస్తామని భరోసా ఇచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లలను భవిత కేంద్రాల్లో చేర్పించి, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులను పోటీలకు సిద్ధం చేసిన ఐ.ఆర్.పీలు, విద్యాశాఖ అధికారుల కృషిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, పలువురు ఉపాధ్యాయులు, భవిత కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు. కలెక్టర్ చిన్నారులతో కలిసి ఫోటోలు దిగి వారిలో ఉత్సాహాన్ని నింపారు.

# ముత్యంపేటలో అక్రమ కట్టడాల కూల్చివేత

**- చివరకు న్యాయమే గెలిచిందన్న గ్రామస్తులు బాధ్యులపై చర్యలకు డిమాండ్**





**కామారెడ్డి, ఫిబ్రవరి 19(డిడి9 వార్త):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం ముత్యంపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు చెందిన భూమిపై అక్రమంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను గురువారం అధికారులు జేసీబీ యంత్రాలతో కూల్చివేశారు. తెలంగాణ హైకోర్టు తుది ఆదేశాల మేరకు చేపట్టిన ఈ చర్యతో గ్రామస్తుల్లో న్యాయం గెలిచిందన్న భావన వ్యక్తమైంది.గ్రామస్తుల వివరాల ప్రకారం, ప్రభుత్వ పాఠశాలకు కేటాయించిన సర్వే నంబర్లు 638/ఏ/1, 638/ఏ/2, 638/ఏఏలో ఉన్న రెండు ఎకరాలు 11 గుంటల భూమిని గతంలో ఉప సర్పంచ్‌గా ఉన్న ముత్తగారి శిరీష్ గౌడ్ ఆక్రమించారని ఆరోపణలు ఉన్నాయి. ఆ భూమిని తన భార్య రోజా పేరుపై రిజిస్ట్రేషన్ చేయించి అక్కడ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టినట్లు గ్రామస్తులు తెలిపారు.నిర్మాణం ప్రారంభ దశలోనే గ్రామస్తులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని, దీంతో గ్రామస్తులు కోర్టును ఆశ్రయించినట్లు చెప్పారు. కోర్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని ఆదేశించినప్పటికీ ఆదేశాలను పట్టించుకోకుండా నిర్మాణం పూర్తి చేసి షాపులను అద్దెకు ఇచ్చినట్లు ఆరోపించారు.దీర్ఘకాల విచారణ అనంతరం హైకోర్టు ఆక్రమిత నిర్మాణాలను పూర్తిగా తొలగించి భూమిని తిరిగి పాఠశాలకు అప్పగించాలని తుది తీర్పు ఇచ్చింది. అధికారులు ఆలస్యం చేయడంతో హైకోర్టు అడ్వకేట్ సరళ మహేందర్ ముందడుగు వేసి పోలీసుల భద్రతలో సంబంధిత అధికారుల సమక్షంలో కూల్చివేత చేపట్టించారు. అనంతరం ఆ స్థలాన్ని పాఠశాల యాజమాన్యానికి అప్పగించారు.ఈ వ్యవహారంపై వార్తలు ప్రచురించిన జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడం కూడా వివాదానికి దారితీసింది. నిజాన్ని వెలుగులోకి తీసుకొచ్చిన వారిపై కేసులు పెట్టారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పాఠశాల భూమిని రక్షించేందుకు గ్రామస్తులు సంవత్సరాల పాటు పోరాడినట్లు తెలిపారు. ఇకపై ప్రభుత్వ భూములపై అక్రమాలు జరగకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# బోధన్ పురపాలక పీఠంపై పద్మ కొలువు

**- అట్టహాసంగా బాధ్యతల స్వీకరణ.. తొలి**
**- సంతకం అభివృద్ధి ఫైలుపైనే**
**- నమ్మకాన్ని వమ్ము చేయను : మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ**



**బోధన్, నిజామాబాద్ జిల్లా 19 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** బోధన్ పురపాలక సంఘం నూతన చైర్‌పర్సన్‌గా తూము పద్మ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్‌లో వేద పండితుల ఆశీర్వచనాల నడుమ ఆమె బాధ్యతలు చేపట్టి, అధికారికంగా తొలి ఫైలుపై సంతకం చేశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల అనంతరం మారిన రాజకీయ సమీకరణాల నేపథ్యంలో, కాంగ్రెస్–ఎంఐఎం పొత్తులో భాగంగా ఈ పదవి కాంగ్రెస్‌కు దక్కిన విషయం తెలిసిందే. ఇటీవల ముగిసిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 17 స్థానాలను, ఎంఐఎం 12 స్థానాలను గెలుచుకున్నాయి. ఈ రెండు పార్టీల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం చైర్‌పర్సన్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఈ క్రమంలో పార్టీ అధిష్ఠానం తూము పద్మను చైర్‌పర్సన్ అభ్యర్థిగా ఖరారు చేయడంతో, ఆమె గురువారం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం తూము పద్మ మీడియాతో మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బోధన్ పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే నా ప్రథమ ప్రాధాన్యత. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సమస్యల పరిష్కారం మరియు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆమె పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి అనేది కేవలం ఒకరితో సాధ్యం కాదని, కౌన్సిలర్లు, అధికారులు మరియు పట్టణ ప్రజలు సమన్వయంతో పని చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మార్గదర్శకత్వంలో బోధన్ మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, కార్యకర్తలు పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# బరంగ్ ఏడ్గి అభివృద్ధికి భారీ నిధులు



**- రూ.1.70 కోట్లతో బైపాస్ రోడ్, డ్రైనేజీ సీసీ పనులకు శ్రీకారం**
**- ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు నిలిపేయాలి : ఏఎంసీ గోండ్ల రాజు**

**బీర్కూర్, ఫిబ్రవరి 19(డిడి9 వార్త):** మండలంలోని బరంగ్ ఏడ్గి గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.1.70 కోట్లతో చేపట్టనున్న బైపాస్ రోడ్, డ్రైనేజీ మరియు సీసీ రోడ్డు అభివృద్ధి పను లను గురువారం ప్రారంభించారు. ఈ పనులు గ్రామ అభివృద్ధికి కీలకంగా మారనున్నాయని స్థానిక నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బీర్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోండ్ల రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో గ్రామ బైపాస్ రోడ్డుకు రూ.1.70 కోట్ల నిధులు మంజూరైనందుకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం ద్వారా వచ్చిన ఈ నిధులను సమర్థవంతంగా వినియోగించుకుంటామని అన్నారు.గతంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద రూ.30 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు గుర్తుచేశారు. ఆ పనులు పూర్తయి కొంత భాగం మిగిలి ఉండగా ఇటీవల వాటిని పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఈ విషయంపై అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.తాము గెలిచినా, ఓడినా ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తామని, గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధుల సహ కారంతో మరిన్ని నిధులు తీసుకువస్తామని చెప్పారు. గ్రామ అభివృద్ధిలో పోటీ ఉండాలే గాని విమర్శలతో అడ్డంకులు సృష్టించడం తగదని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి సహకారంతో గ్రామానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదేపురం గంగారాం, గాజుల పండరి, ఇందూర్ గజేం దర్, బోయి లాలయ్య, శావులం శంకర్, గోండ్ల గంగారాం, సూపర్వైజర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెంచాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి

- **జనరల్ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ.. గైనిక్, ఎన్ఐసీయూ విభాగాల పరిశీలన**
- **సాధారణ ప్రసవాలకే మొగ్గు చూపాలి.. సీ-సెక్షన్లపై ఆంక్షలు**
- **నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు : వైద్యులకు హెచ్చరిక**
- **పరిశుభ్రత, సమయపాలనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశం**





**నిజామాబాద్ జిల్లా 19 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :**జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించిన ఆమె, రోగులకు అందుతున్న వైద్య సేవలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గైనిక్ వార్డ్, ఎన్ఐసీయూ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి, మాతాశిశు సంరక్షణ చర్యలపై వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. తనిఖీలో భాగంగా కలెక్టర్ వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను, రోగుల కేస్ షీట్లను తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాల్సిన బాధ్యత వైద్యులపైనే ఉంది. ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని ఆమె అన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. అనవసరంగా సిజేరియన్ (సి-సెక్షన్)లు చేయవద్దని, అత్యవసర పరిస్థితుల్లో తప్ప సాధ్యమైనంత వరకు సాధారణ కాన్పులు జరిగేలా చూడాలని వైద్యులను ఆదేశించారు. మాతాశిశు మరణాలు సంభవించకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, అవసరమైన మందుల నిల్వలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు అసౌకర్యం కలగకుండా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. భద్రతా దృష్ట్యా ఆసుపత్రిలోని అన్ని విభాగాల్లో సీసీ కెమెరాలు నిరంతరంగా పనిచేసేలా పర్యవేక్షించాలని అధి,కారులకు సూచించారు. ఈ పర్యవేక్షణలో జిల్లా వైద్యాధికారి డా క్టర్ ఎల్. రాములు, జలగం తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# కోడిచెర్ల గ్రామంలో సీసీ రోడ్లు, డ్వాక్రా మహిళ భవనం నిర్మాణానికి భూమి పూజ





**పోతంగల్, ఫిబ్రవరి 19 (డిడి9వార్త):** నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలోని కోడిచెర్ల గ్రామంలో నూతనంగా ఏర్పడిన పాలకవర్గం ఆధ్వర్యంలో సీసీ రోడ్లు మరియు డ్వాక్రా మహిళ భవనం నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు పాలకవర్గం కట్టుబడి ఉందని గ్రామ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొండె కవిత ఇర్వంత్, ఉప సర్పంచ్ కోటగిరి గంగారం, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, వార్డు సభ్యుడు గంట శ్రీకాంత్, గ్రామ స్థులు రాజు పటేల్, బిర్లా కేశవ్, గణేష్, ఉమ్మనేని శ్రీనివాసరావు, జీపీ కార్మికులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పోచారం సందడి





**బాన్సువాడ, ఫిబ్రవరి 19(డిడి9 వార్త):**బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో గురువారం నిర్వహించిన పలు అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు, స్థానిక శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. బాన్సువాడ గ్రామీణ మండలం బుడిమి గ్రామంలో గురు మదనానంద సరస్వతి పీఠాధీశ్వరులు మాధవానంద సం`స్వతి స్వామి సమక్షంలో శ్రీ హరి హర దేవి దేవతల ప్రతిష్ఠాపన మహోత్సవం సందర్భంగా నిర్వహించిన జలాధివాసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.అనంతరం మోస్రా మండలం గోవూరు గ్రామ ప్రధాన రహదారిపై ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదనంతరం గోవూరు గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.50 లక్షలతో నిర్మించిన జనరల్ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించారు.మరియు వర్ని మండలం తగిలేపల్లి గ్రామంలో హంపి పీఠాధిపతి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి సమక్షంలో హనుమాన్ ఆలయ ప్రాంగణంలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన ఆశ్రమ భవనాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.





# బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహణ



**పోతంగల్, ఫిబ్రవరి 19 (డిడి9వార్త):** నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలోని రామ్ గంగ నగర్ పాఠశాలలో మరియు టాక్లి గ్రామంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చైల్డ్లైన్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జోష్ణ దేవి, అనిత మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిపించడం చట్ట రీత్యా నేరమని గుర్తు చేసి, పిల్లల విద్యాభివృద్ధి మరియు భవిష్యత్తు కోసం అలాంటి చర్య లను నిరోధించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటరమణమ్మ, అంగన్వాడీ టీచర్లు ప్రేమలత, అనిత, శాంతమ్మ, రామ్ గంగ నగర్ సర్పంచ్, టాక్లి సర్పంచ్, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.